# తప్పిపోయిన దేవుని కుమారులు

**పాఠ్యోద్దేశం :** ఇశ్రాయేలీయుల చరిత్ర నశించిపోయిన వారికి సువార్త ప్రకటించుటకు దేవుడు విశ్వాసులైన వారిని ఎట్లు వినియోగించుకొనెనో అను దానిని తెలియజేయు చరిత్రయు నియు, ఆలాగుననే మానవులందరును సమానముగానే దేవునికి ముఖ్యులనియు చూపుట.

## ఉపోద్ఘాతము

రోమా సామ్రాజ్యకాలమందు "మనుష్య కుమారుని పోలిన యొకడు" వచ్చి యున్నట్లు మనము ఇంతకుమునుపు చదివిన పాఠములో నేర్చుకొంటిమి. ఆయనే యేసుక్రీస్తు. దేవుని రాజ్యముపై ఆయనకు అధికారమీయబడినపుడు ఇశ్రాయేలీ యులను మాత్రమే గాక ఆయన సమస్త జనులను ఏలవలసియుండెనని ఈ క్రింది ప్రవచనములలో మనము చూడగలము.

*సకల జనులును రాష్ట్రములును ఆ యా భాషలు మాటలాడువారును ఆయనను సేవించునట్లు ప్రభుత్వమును మహిమయు ఆధిపత్యమును ఆయన కీయబడెను. ఆయన ప్రభుత్వము శాశ్వతమైనది అదెన్నటికిని తొలగిపోదు ఆయన రాజ్యము ఎప్పుడును లయముకాదు.* *దానియేలు 7:14*

ఇతరులైన ప్రజలే **అన్యజనులు**. యూదులతో అన్యజనుల చేరిక (inclusion) ఒక క్రొత్త ఆలోచన కాదు. ఏలయనగా, "ప్రజలు అతనికి విధేయులై యుందురు" అని ఆదికాండ వివరణలో మనము చదువగలము (ఆది 49:10). "చేతి సహాయము లేక తీయబడిన ఒక రాయి సర్వభూతల మంతమహాపర్వతమాయెను"ని దానియేలు చెప్పెను (దానియేలు 2:34,35). భూమి మీద జీవించిన మనుష్యులలో ఎల్లప్పుడును అన్యజనులే అధికసంఖ్యలో నుండిరి. ఈ పాఠములోదేవుని నిత్యరాజ్య దృక్పథములో యూదులను, అన్యులను, వారి వారి సముచిత స్థానము (proper perspective)ల యందుంచుదుము.

## పాఠము

*ఇశ్రాయేలీయుల జనసంఖ్య అమితమై లెక్కలేని సముద్రపు ఇసుకంత విస్తారమగును. ఏ స్థలమందు - మీరు నా జనులు కారన్న మాట జనులు వారితో చెప్పుదురో ఆ స్థలముననే - మీరు జీవముగల దేవుని కుమారులైయున్నారని వారితో చెప్పుదురు.* *హోషేయ 1:10*

అపొస్తలుడైన పౌలు రోమా పట్టణములోని క్రీస్తుసంఘమునకు వ్రాసిన తన పత్రికలో హోషేయ ప్రవచనముపై వ్యాఖ్యానము చెప్పెను. ఒకప్పుడు వారు దేవుని ప్రజలుగయుండకపోయినను ఇప్పుడు దేవుని కుమారులై యున్నారని అన్యజనులలో నుండి వచ్చిన సభ్యులకు పౌలు రూఢి (assured)పరచెను (రోమా. 9:24-26). అయినను పాతనిబంధన చరిత్రలోని అన్యజనులపాత్రకు సంబంధించి ఈ క్రింది వివాద దృక్పథము (dismal view)ను పౌలు మనకిచ్చియున్నాడు.

*ఆ కాలమందు ఇశ్రాయేలుతో సహపౌరులు కాక, పరదేశులును, వాగ్దాన నిబంధనలు లేని పరజనులును, నిరీక్షణలేని వారును, లోకమందు దేవుడు లేనివారునైయుండి, క్రీస్తుకు దూరస్థులైయుంటిరని మీరు జ్ఞాపకము చేసికొనుడి.* *ఎఫెసీ. 2:12*

పౌలు చెప్పియున్నట్లుగా అబ్రాహాము నుండి క్రీస్తు వరకు గడిచిపోయిన 2000 సంవత్సరముల కాలములో అన్యజనులు తమ కొరకు నిర్వహింపబడునదేదైన అంతంత మాత్రము గానే కలిగియుండిరి (Did not have much going for the themselves.) విగ్రహముల నిమిత్తమై వారిలో యెక్కువమంది దేవునిని విడిచిపెట్టిరి కాని కొందరు రక్షింపబడిరి. ఏలయనగా వారు స్వాభావికముగా జీవనియమమును పాటించిరి (రోమా. 2:14). మోషే ధర్మశాస్త్ర సంబంధమైన నీతివిధిని వారు దీని ద్వారా నెరవేర్చినవారైరి (రోమా. 2:26). ధర్మశాస్త్రమునకు తమంతట తాముగాలో బడుటద్వారా కొందరు అన్యులు యూదామత ప్రవిష్టు (Jewish proselytes) లైరి (మత్తయి 23:15; అపొ. కార్య. 2:10). ఇశ్రాయేలీయులు కాకపోయినను దేవునిచేత అంగీకరింపబడినవారునైన మోషే మామయునైన యిత్రో వంటివారు గలరు (నిర్గమ 18:1). రోమా సైనికుడైన కొర్నేలి కూడ దేవుని ప్రార్థించెను దేవుడతని ప్రార్థనలకు జవాబిచ్చెను (అపొ. కార్య. 10:1-3). అయితే చాలామంది నిరీక్షణలేని వారైరి. ఏలయనగా వారు దేవుడు లేనివారై యుండిరి. అయినను యీ కాలమంతటిలో తన కుమారులుగా వారిని కలిగియుండుటకైన తన పథకమును దేవుడు కొనసాగించు కొనుచుండెను. జనాంగములన్నింటిలో తన నామమును బయలుపరచు కొనుటకు దేవుడు ఇశ్రాయేలీయులను వినియోగించుకొనుచుండెను.

*తూర్పుదిశ మొదలుకొని పడమటిదిశ వరకు అన్యజనులలో నా నామము ఘనముగా ఎంచబడును. సకల స్థలములలో ధూపమును పవిత్రమైన యర్పణయును అర్పింప బడును. అన్యజనులలో నా నామము ఘనముగా ఎంచబడునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు.* *మలాకీ 1:11*

భూమి మీద మానవులందరి నిమిత్తమై ఒక పథకమును రూపొందించునట్లు దేవుని సహజ స్వభావము (very nature) ఆదేశించెను. పౌలు "దేవునికి పక్షపాతము లేద"ని పలికియుండెను "ఆయనయందు ఏ చంచలత్వమైనను గమనాగమనము వలన కలుగు ఏ ఛాయయైనను లేదు" అని యాకోబు చెప్పను (రోమా 2:11; యాకోబు 1:17). పేతురు చెప్పినట్లు "ఎవడును నశింపవలెనని ఇచ్ఛయింపక అందరూ మారుమనస్సు పొందవలెన" ని దేవుడు కోరిన పక్షమందు నిరీక్షణలేని వారుగా అన్య జనులుండినపుడు ఆయన వారి విషయమై విచారించియుండెను (2 పేతురు 3:9). **తమ స్వకీయ భ్రష్టత్వమును** బట్టియే వారికా సమయమున అట్టిస్థితి సంభవించినది. అయితే వారి సమస్యలను జయించుటకు దేవుడు వారికి సహాయము చేయుటకు పథకము వేయుచుండెను. ఇంతవరకు చెప్పు కొనిన ఆలోచనలను మనస్సునందుంచు కొని దేవుని

రాజ్యముతో ఇశ్రాయేలీయలు మరియు అన్యజనులు అను వారికి గల సంబంధమును గూర్చిన నిజమైన దృక్పథము (true perspective)ను మనము పొందగలవారమౌదుము.

నోవహు మరియు ఆయన కుటుంబము ఓడలోనుండి వెలుపలికి వచ్చిన సమయములో భూమిమీద తాను సృష్టించిన తన ప్రజలందరితో దేవుడు **ఒకే ఆత్మీయ స్థాయిని** బట్టి వ్యవహరించు చుండెనని పునఃశ్చరణ విధానము (by way of review) వలన మనము ఆలోచించుదము. కాని, ఐదువందల ఏండ్లు గడిచిన పిమ్మట ఇస్సాకు సంతానము మాత్రమే తన కుమారులని దేవుడు ప్రకటించెను. మిగిలిన ప్రజలకు ఏమి సంభవించినది? తమ్మును సృజించిన దేవునిని వారు విసర్జించి యుండిరి. తత్ఫలితముగా, దేవుడు వారిని విడిచిపెట్టెను (రోమా. 1:21). దేవుని కుమారులుగా తమ పాత్రను వారు అంగీకరించునంత వరకు దేవుడు వారిని విడిచి పెట్టియుండెను. కావున, అబ్రాహాము నుండి క్రీస్తు వరకును అన్యజనుల పాత్ర తప్పిపోయిన కుమారుని పాత్రయై యుండెను. అయినప్పటికిని, అబ్రాహామును దేవుడు పిలిచినప్పుడు అన్యజనులు కూడ దేవుని మనస్సు నందుండిరని చూచుట కష్టతరము కాదు. "నీ యందు భూలోక వంశములన్నియు ఆశీర్వదించబడును"ని దేవుడు అబ్రాహాముతో చెప్పెను (ఆది. 12:3). యెషయా చెప్పిన ప్రకారము దేవుని యొక్క తప్పిపోయిన కుమారులను తిరిగి తీసుకొనివచ్చు దేవుని సువార్త ప్రకటన పథకములో ఇశ్రాయేలీయులు ఒక వెలుగు కావలసియుండిరి (యెషయా 42:6).

> *నీవు యాకోబు గోత్రపువారిని ఉద్ధరించునట్లును ఇశ్రాయేలులో తప్పింపబడినవారిని రప్పించునట్లును నా సేవకుడవై యుండుట ఎంతో స్వల్ప విషయము భూదిగంతముల వరకు నీవు నేను కలుగజేయు రక్షణకు సాధనమగుటకై అన్యజనులకు వెలుగైయుండు నట్లు నిన్ను నియమించి యున్నాను.*
>
> *యెషయా 49:6*

ముందరి పాఠములో చెప్పబడినదియు, దానియేలు ద్వారా ప్రవచింపబడినది యునైన రాజ్యము **తప్పక అన్యజనులను కలుపుకొన** (include) **వలసియుండెను.** అట్లు కానియెడల, అన్యజనులమైన మనము విడిచిపెట్టబడినవారమైయుందుము. ఈ క్రింది ప్రవచనములో యెషయా మన యొక్క చేరిక (inclusion)ను గూర్చి చాల స్పష్టముగా మాట్లాడెను గనుక దేవుడు మనలను విడిచిపెట్టలేదు.

> *ఆ దినమున ప్రజలకు ధ్వజముగా నిలుచుచుండు యెష్షయి వేరు చిగురునొద్ద జనములు విచారణ చేయును. ఆయన విశ్రమ స్థలము ప్రభావము గలదగును.* *యెషయా 11:10*

ఆలాగుననే, **దావీదు ఇంటి వారికి** వాగ్దానము చేయబడిన రాజ్యములో అన్యజనులు చేర్చుకొనబడుట అత్యంత ఆవశ్యకము (imperative). ఇది యూదుల కొరకైన రాజ్యమైయుండిన యెడల అన్యజనులను కూడ అది కలుపుకొనవలసి యున్నది. ఏలయనగా, "అబ్రాహాము సంతానము ద్వారా భూలోకవంశములన్నియు ఆశీర్వదింపబడును" ని చెప్పబడెను. అబ్రాహాము అనేక జనములకు తండ్రి (రోమా 4:17). అబ్రాహాము సంతానము ద్వారా రెండు విభిన్న రాజ్యములను గూర్చి ప్రవక్తలు మాట్లాడలేదు. ఒకే ఒక రాజ్యము ప్రస్తావించబడెను. అది "యెష్షయి మొద్దునుండి పుట్టిన చిగురు" ద్వారా వచ్చిన రాజ్యము (యెష్షయా 11:1). యెష్షయి కుమారుడే దావీదు (రూతు 4:22). కావున దావీదు ఇంటివారికి వాగ్దానము చేయబడిన రాజ్యములో సమస్త జనాంగములోని ప్రజలు తప్పక ప్రవేశము కలిగి యుండవలెను. మొదటి పాఠములో చెప్పబడినదియు, దానియేలు ద్వారా ప్రవచింపబడినదియునైన రాజ్యము ఇంకను భవిష్యత్తులో స్థాపింప బడవలసియుండినయెడల, అన్యజనులు ఇంకను ఒక రాజ్యమునుగాని, రాజును గాని కలిగియుండ లేరు. అయితే ఆ రాజ్యము రోమా రాజులకాలములో స్థాపింపబడవలసిన రీతినే స్థాపింపబడి యుండిన యెడల మనమందరము యొక రాజ్యమును కలిగియున్నాము (1 కొరింథీ. 8:6).

దేవుని రాజ్యమును గూర్చి మనము మాట్లాడునప్పుడు దాని **నిత్యత్వమును** గూర్చిన భావనను దయతో గమనించాలని మనవి (కీర్తనలు 145:13). అందువలన, అది విభిన్నరీతిలో మానవాళికి అనుగ్రహించబడెనని మా అభిప్రాయము. ఉదాహరణకు రోమా సామ్రాజ్య కాలములో యేసుకు దేవుని నిత్యరాజ్యముపై సర్వాధికారము ఇవ్వబడెను. అందువల్ల, యేసు రాజ్యము స్థాపింపబడిన దని మనము చెప్పవచ్చును. ఈ రాజ్యమే యూదుల యొద్ద నుండి తీసివేయబడి ఇతరులకివ్వ బడునని యేసు ముందుగానే చెప్పటం మనం మరిచిపోకూడదు (మత్తయి 21:43).

మానవ ప్రమేయమైన దేవునిరాజ్య సింహాసనముపై సొలొమోను ఒక సమయమున కూర్చుండెనను విషయము మనము జ్ఞాపకము చేసుకొనవలయును (1 దిన. 28:5). యేసు ఇప్పుడు ఎవరిపై పరిపాలిస్తున్నాడో వారికి అది ఇవ్వబడినది. ఆయన రాజ్యమునకు రాజు, సంఘమునకు శిరస్సు. దేవుడు కోరిన ఫలమును ఫలించుటకు దాని నిర్వాహణలో మార్పు ద్వారా పోవలసిన కారణం, విశ్వాసులైన సంఘ సభ్యులే దేవుడు కోరిన ఫలములు (ఎఫెసీ. 3:8-13) గనుక యేసు మరలా వచ్చునపుడు ఆయన ఇదే రాజ్యమును దేవునికి అప్పగించును (1 కొరింథీ. 15:23, 24).

మనమిప్పుడు దేవుని రాజ్యములో యూదులు అన్యులకు గల సంబంధమునకు తిరిగి వచ్చెదము. అబ్రాహాము నుండి క్రీస్తువరకు 2000 సంవత్సరములు భౌతికమైన ఇశ్రాయేలుతో దేవుడు అంత సన్నిహితముగా ఎందుకు పనిచేసెనో మనమిప్పుడు చూడగలము. ఇశ్రాయేలీయులు దేవునికి ముఖ్యులే. కాని, అన్యజనులకంటె ఎక్కువ ముఖ్యులుకారు. అన్యజనులను అనగా దేవునియొక్క తప్పిపోయిన కుమారులను తిరిగి రప్పించుటకు సహాయకరముగా నుండునట్లు దేవుడు సువార్త ప్రకటన సాధనముగా యూదులను వినియోగించుకొనెను. స్తెఫను సాక్ష్యము

పలికినట్లు ఇశ్రాయేలీయులు నిజముగా "ముష్కరులై" యుండిరి. మరియు పరిశుద్ధాత్మను ఎదిరించిరి (అపొ. కార్య. 7:51). బబులోను చెర మూలముగా దేవుడు వారిని శిక్షించుటకు ఇది యొక కారణమై యుండెను. కాని, ఇది అన్యజనులకును ఒక పాఠమే. ఒక పునః నిర్మాణము జరుగు ననియు, అన్యజనులు మరలా ప్రయోజనము పొందెదరనియు ఆమోసు ప్రవచించెను.

*పడిపోయిన దావీదు గుడారమును ఆ దినమున నేను లేవనెత్తి దాని గోడను బాగుచేసి దాని పోయిన చోట్లను బాగుచేసి, ఎదోము శేషమును నా నామము ధరించిన అన్యజనులనందరిని నా జనులు స్వతంత్రించుకొనునట్లు పూర్వపురీతిగా దానిని మరల కట్టుదును.* *ఆమోసు 9:11,12*

ఇశ్రాయేలీయుల 70 యేండ్ల చెర తరువాత పడిపోయిన దావీదు గూడారమును లేవనెత్తుట అనగా యెరూషలేము యొక్క పునఃనిర్మాణమును సూచించుచున్నది. ఎజ్రా, నెహెమ్యా గ్రంథములలో మనము చదివినట్లు క్రీ. పూ. 500 సంవత్సరములకు పూర్వమే ఇది సంభవించినది. నేడు కూడ దేవుడు తప్పిపోయినట్టి తన కుమారులైన యూదులు, అన్యులు అనువారిని తిరిగి రప్పించుటకు ఆత్మ సంబంధమైన ఇశ్రాయేలు అయిన క్రీస్తు సంఘమును ఉపయోగించు కొనుచున్నాడు (రోమా. 1:16 11:1-6). మానవులందరూ దేవుని కుమారులు కావలెననియు, వారు, ఆయనను ఆరాధించవలెననియు దేవుడు ఇప్పుడు ఎల్లప్పుడును కోరుచున్నాడు.

*నీవు సృజించిన అన్యజనులందరును వచ్చి నీ సన్నిధిని నమస్కారము చేయుదురు. నీ నామమును ఘనపరచుదురు.* *కీర్తనలు 86:10*

సువార్త ప్రకటింపని సంఘము భ్రష్టత్వకాలములలో నుండిన ఇశ్రాయేలీయులను పోలినట్టిది. అన్యులకు వెలుగుగా ఇశ్రాయేలీయులు దేవుని సేవింపని అనేక సందర్భ ములు వారి చరిత్రలో కలవు. "వ్రాయబడిన ప్రకారము మిమ్మునుబట్టియే గదా దేవుని నామము అన్యజనుల మధ్య దూషింపబడుచున్నదని" చెప్పబడినట్లు మన విషయములో చెప్పబడకుండును గాక! (రోమా. 2:24; యెషయా. 52:5).

## చర్చ కోసం ప్రశ్నలు

1. అబ్రాహాము నుండి క్రీస్తు వరకును అన్యజనుల సాధారణ పరిస్థితిని అపొస్తలుడైన పౌలు ఎట్లు ప్రక్షేపించెను?
2. పై నుదాహరించిన కాలమంతటిలో యూదులు అన్యులు అను వీరి సంబంధ మును సరియైన రీతిలో ఆలోచించుటకు దేవుడు మానవుని ఎందుకు సృష్టించెనో ఎరుగుట మనకెట్లు సహాయకరము?
3. నోవహు నుండి అబ్రాహాము వరకు ప్రజలతో దేవుడు వ్యవహరించిన విధానములో మార్పుకు దారి తీసిన హేతువేమి?
4. ఎవరినైనను దేవుడు ఎంత కాలము విడిచిపెట్టును?
5. అబ్రాహాము నుండి క్రీస్తు వరకు జీవించిన అన్యుల పాత్రను బాగుగా వివరించు మాట ఏది?
6. అన్యుల పరముగా నిర్వర్తించుటకు ఏ పాత్రను దేవుడు ఇశ్రాయేలీయుల కొరకు యేర్పాటు చేసియుండెను?
7. దేవుడెల్లప్పుడు అన్యజనులను గూర్చి ఆలోచించియుండెనని చూపు లేఖనములను వరుసగా వ్రాయుము.
8. దావీదు వంశస్థులకీయబడిన వాగ్దానములలో అన్యజనులును చేరియుండిరని తలంచుట ఏల అత్యంత అవశ్యకము (imperative)?
9. తమ పాత్రను గూర్చి సరియైన దృక్పథమును కలిగియుండుటకు యూదులు ఏ భావన అర్థము చేసుకొనవలసియుండిరి?
10. యూదుల ఎడబాటు తరువాత దేవుడు అంగీకరించిన కొందరు అన్యజనులను గుర్తింపుము.
11. మలాకీ 1:11లో చెప్పబడినట్లు దేవుడు తన గురిని సాధించి యుండెనా?
12. క్రీస్తు రాజ్య స్థాపనను అర్థం చేసుకొనుట కొరకు దేవుని రాజ్యము యొక్క నిత్యత్వమును మనస్సునందు ఎందుకుంచుకొనవలెను?